

ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

## రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్‌దే అధికారం

**ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

మర్కూక్, నవంబర్ 13 : తెలంగాణలో మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రానుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, హరిపంతులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాములపర్తి గ్రామానికి చెందిన సుమారు 20 మంది బీజేపీ కార్యకర్తలు ఎఫ్‌డీసీ చైర్మన్ సమక్షంలో బీఆర్‌ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌లో చేరివారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో మర్కూక్ మండలం అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అబివృద్ధి పనులను చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో గజ్వేల్ అద్భుతం

గజ్వేల్ అర్బన్, నవంబర్ 13 : అభివృద్ధితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అద్భుతంగా మారిందని ఐఎంఏ వైద్యులు, రిటైర్డ్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పెంటాచారి అన్నారు. సోమవారం పట్టణంలోని 20వ వార్డులో కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటాచారి మాట్లాడుతూ 50 ఏండ్లుగా గజ్వేల్‌లో తాము వైద్యసేవలను అందిస్తున్నామని, గతంలో ఎన్నడూలేని విధంగా మున్సిపాలిటీ అద్భుతంగా అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ఇంటింటికీ గోదావరి జలాలు అందించడం అభినందనీయమన్నారు.



ఐఎంఏ వైద్యుడు పెంటాచారికి కరపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి

**ఇంటింటా అభివృద్ధి మాటలతో స్వాగతం..**


15వ వార్డులో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజలంతా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను నాయకులకు వివరించడంతో ఆశ్చర్యపోయారు. ప్రజలంతా కేసీఆర్ చేసిన అభివృద్ధి, పథకాలను వివరించడంతో నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. 5,17వ వార్డుల్లో కౌన్సిలర్లు శ్యామలా మల్లేశం, లక్ష్మీకిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ఇన్‌చార్జి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రచారంలో పాల్గొన్నారు. 16వ వార్డులో కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మీదుర్గాప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## రైతుల ఆర్థికాభివృద్ధికే పథకాలు

జగదేవ్‌పూర్, నవంబర్ 13 : రైతుల ఆర్థికాభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలను అమలు చేసి వ్యవసాయాన్ని పండుగ చేసిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ఇన్‌చార్జి రాధాకృష్ణశర్మ కోరారు. సోమవారం మండల పరిధిలోని మందపూర్, పలుగుగడ్డ, కొండాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ బాలేశంగౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు నరేశ్, భిక్షపతి, రాజేశ్వరి, రవి, జహంగీర్‌యాదవ్, ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌కు మద్దతు తెలిపిన పెయింటర్స్..**

జగదేవ్‌పూర్, నవంబర్ 13 : సీఎం కేసీఆర్‌కు మండల పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం మండల ఇన్‌చార్జి రాధాకృష్ణశర్మను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే గజ్వేల్ అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



జగదేవ్‌పూర్ : పలుగుగడ్డ ప్రచారంలో మాట్లాడుతున్న రాధాకృష్ణశర్మ

# లక్ష మెజార్టే లక్ష్యంగా పనిచేయాలి

**బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రావు**

ములుగు, నవంబర్ 13 : గజ్వేల్ నుంచి కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టీ అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మండల సమన్వకర్త డాక్టర్ పేర్యాల రవీందర్‌రావు సూచించారు. సోమవారం ములుగు మండల పరిధిలోని మామిడ్యాలలో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి అర్జున్‌గౌడ్, కల్లుగీత సంఘం రాష్ట్ర కార్యదర్శి అంజన్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పలు కులసంఘాల నాయకులు సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానాలు చేసి కాపీలను అందజేశారు. అనంతరం రవీందర్‌రావు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రానుందని తెలిపారు. గ్రామస్తులంతా బీఆర్‌ఎస్‌కే తమ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని వివరించారు. కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి సీఎం కేసీఆర్‌కు లక్ష ఓట్ల పైచిలుకు మెజార్టీని కానుకగా ఇవ్వాలన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మండల సమన్వకర్త రవీందర్‌రావు

కార్యక్రమం లో బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, జడ్పీ కో-ఆప్షన్ సభ్యు డు సయ్యద్ సలీం, పీఏసీఎస్, ఏఎంసీ, ఎంపీపీ ఉపాధ్యక్షులు నరేశ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, బీసీ సెల్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం..**

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మండల సమన్వయకర్త డాక్టర్ పేర్యాల రవీందర్‌రావు అన్నారు. ములుగు మండల పరిధిలోని అడవిమజీద్‌కు చెందిన 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నర్సంపల్లి అర్జున్‌గౌడ్, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి అంజన్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు లింగారెడ్డి, బీసీ సెల్ మండల నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



గజ్వేల్ : మక్తమాసాన్‌పల్లిలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

గజ్వేల్, నవంబర్ 13 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మక్తమసాన్‌పల్లి, రంగంపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని చెప్పారు. గ్రామాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రతిపక్ష నాయకులు పబ్బం గడుపుతున్నారని చెప్పారు. కేసీఆర్ పాలనతోనే న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు ఉన్నారని తెలిపారు. తెలంగాణతోపాటు గజ్వేల్‌లో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, రైతుబంధు సమితి సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, ఎల్లయ్య, రఘుపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సర్పంచులు నర్సమ్మ, వెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇంటింటి ప్రచారం

గజ్వేల్‌అర్బన్/కొండపాక/వర్గల్/మర్కూక్, నవంబర్ 13 : గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం జోరందుకున్నది. సోమవారం గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఇంటింటికీ వెళ్లి మహిళలు, వృద్ధులు, యువతను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రచార రథాన్ని వాడవాడలా తిప్పుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్గల్ : నాచారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మర్కూక్ : కాశిరెడ్డిపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కొండపాక : దుద్దెడలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కుమార్‌యాదవ్



గజ్వేల్ అర్బన్ : క్యాసారంలో బీడీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ బాలమణి

## ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్

గజ్వేల్ అర్బన్, నవంబర్ 13 : ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ సీఎంగా ఉండడం మన అదృష్టమని, నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గ్రామగ్రామాన తిరిగి సీఎం కేసీఆర్ ఆయా ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న కష్టాలు తెలుసుకున్నారని, రాష్ట్రం వచ్చాక ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించారని తెలిపారు. అనంతరం 4వ వార్డు గుండన్నపల్లిలో కౌన్సిలర్ పంబాల అర్చనాశివకుమార్, 3వ వార్డులో కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మీకనకయ్య, 10వ వార్డులో కౌన్సిలర్ రహీం, 8వ వార్డులో కృష్ణారెడ్డి, 15వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీకిషన్‌రెడ్డి, 5వ వార్డులో శ్యామలామల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆయా వార్డుల అధ్యక్షులు పాల్గొన్నారు.



గజ్వేల్ అర్బన్ : 3వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి